**బీఆర్ఎస్ హోరు**



వాగ్మారే సతీశ్‌కు గులాబీ కండువా కప్పుతున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- అభివృద్ధి, సంక్షేమమే మళ్లీ గెలిపిస్తాయి
- కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు
- బీఆర్ఎస్‌లో చేరికలు



ఇర్ఫాన్‌కు కండువా కప్పుతున్న కోవ లక్ష్మి

ఆసిఫాబాద్, అక్టోబర్ 17 : ముచ్చటగా ముడోసారి అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని కుమ్రం భీం ఆసిఫాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు ధీమా వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో గాదిగూడ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి వాగ్మారే సతీశ్, సాయి, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నాందేవ్‌తో పాటు పలువురు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కోవ లక్ష్మి, ఆత్రం సక్కు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తాయని పేర్కొన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలు చేరుతున్నాయని, ఈ ఘనత సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యోగేశ్, ఎంపీటీసీ సూర్యవంశీరావు, జక్కు, దిలీప్ పాల్గొన్నారు.

**ఉద్యమ గాయకుడి చేరిక..**

తెలంగాణ ఉద్యమ గాయకుడు, సీనియర్ కళాకారుడు ఇర్ఫాన్ జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి సమక్షంలో ఆయన నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనను పార్టీ జెండా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోవ లక్ష్మి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో కృషి చేసిన కళాకారులకు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గుర్తింపునిచ్చి భరోసా కల్పించారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో, బంగారు తెలంగాణ నిర్మాణంలో ఇర్ఫాన్ కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థి సంఘం నాయకుడిగా తనదైన పాత్రపోషించిన ఆయన మళ్లీ పార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇర్ఫాన్ మాట్లాడుతూ తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరడం తల్లి ఒడికి చేరినట్టుగా ఉన్నదని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకుడు జాకీర్, ప్రేమ్ తదితరులున్నారు.

# తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి

- అభివృద్ధిని ఇంటింటా తెలియజేయాలి
- ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని
- క్యాతనపల్లిలో సోషల్ మీడియా వారియర్స్‌తో సమావేశం



రామకృష్ణాపూర్ : మ్యానిఫెస్టో కరపత్రాలు విడుదల చేస్తున్న విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని

రామకృష్ణాపూర్, అక్టోబర్ 17 : రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని సోషల్ వారియర్స్‌కు ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని పిలుపునిచ్చారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలోని ఎంఎన్ఆర్ గార్డెన్‌లో మంగళవారం చెన్నూర్ నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ బాల్క సుమన్, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని, మీడియా కన్వీనర్, టీఎస్‌టీఎస్ చైర్మన్ జగన్మోహన్‌రావు అతిథులుగా హాజరయ్యారు. సుమారు 3 వేల మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విప్ సుమన్, ఎంపీ మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ చేసిన అభివృద్ధిని ఇంటింటా తెలియజేయాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రతీ ఓటరుకు వివరించాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్స్‌దేనని పేర్కొన్నారు. సోషల్ మీడియా వినియోగంపై వారియర్స్ దిశా నిర్దేశం చేశారు. 'మన చెన్నూర్–మొబైల్ యాప్'ను వారు ప్రారంభించారు. నిత్యం వారియర్స్‌తో అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఒక్కసారి బటన్ నొక్కితే 3 వేల మందితో ఒకేసారి వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రణాళికతో ప్రచారం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. అలాగే ఎన్నికలకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పాటలను విడుదల చేశారు. మ్యానిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరించారు. బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారరథాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పుట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రైనర్ సత్యప్రసాద్, రుద్రబట్ల సంతోష్, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ జంగం కళ, బీఆర్ఎస్ పట్టణ ఇన్‌చార్జి గాండ్ల సమ్మయ్య, వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ మండలాల సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు..**

భీమారం, అక్టోబర్ 17 : సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో పాటు, తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై స్థానిక బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. క్యాతనపల్లిలో ఆయన ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కాగా, వారికి విప్ సుమన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ భీమారం మండల ప్రధాన కార్యదర్శి భారత్ రెడ్డి, కిషన్ మోర్చా అధ్యక్షుడు కంకణాల సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి సెగ్యం మల్లేశ్, బీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఆవుడం సురేశ్, యూత్ అధ్యక్షుడు గుడిమల్ల బాపు, బూత్ అధ్యక్షుడు బైర్నెని లక్ష్మణ్, నాయకులు కొలకాని అనిల్, దుర్గం యువరాజు, మనోభోతుల కుమార్, ఇరుమళ్ల రాజేశ్, పల్ల కృష్ణమూర్తి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, రాష్ట్ర నాయకులు చెలుకు సరోత్తమరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా రాజ్‌కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల ప్రణీత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



భీమారం : పార్టీలో చేరిన నాయకులతో విప్ బాల్క సుమన్



మంచిర్యాల పట్టణంలోని గౌతమీనగర్ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

# కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి

- మంచిర్యాల గడ్డపై గులాబీ జెండా ఎగరాలి
- సామాన్యుడి మేలు కోసమే కేసీఆర్ మ్యానిఫెస్టో
- ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు
- నెల్కివెంకటాపూర్, రెబ్బెన్‌పెల్లి, మంచిర్యాల పట్టణంలో ఇంటింటా ప్రచారం

దండేపల్లి, అక్టోబర్17 : కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని, మంచిర్యాల మరింత అభివృద్ధి కావాలంటే నియోజకవర్గం గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. దండేపల్లి మండలంలోని నెల్కి వెంకటాపూర్, రెబ్బెన్‌పెల్లి గ్రామాల్లో మంగళవారం ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటా తిరుగుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరినీ పలుకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అనిల్, పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**మంచిర్యాల పట్టణంలో..**

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 17 : మంచిర్యాల పట్టణంలోని 27వ వార్డు గౌతమీనగర్‌లో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే దివాకర్‌రావు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ.. సామాన్యుడికి మేలుచేయడం కోసం కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, నాయకులు సిరికొండ కొండల్ రావు, మాదాడి హన్మంతరావు, కార్కూరి చంద్రమౌళి, బాపు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకు జీవితం అంకితం

- సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప
- సుమారు వెయ్యి మంది బీఆర్ఎస్‌లో చేరిక

కాగజ్‌నగర్, అక్టోబర్ 17 : ప్రజా సేవ కోసం జీవితాన్ని అంకితం చేస్తానని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు బీఎస్పీ సీనియర్ నాయకులు సుమారు వెయ్యి మంది మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారికి కోనప్ప గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు బీజేపీ, బీఎస్పీను చిత్తుచిత్తుగా ఓడిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందిస్తూ తనవంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఇతర పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలు, ఆరోపణలను నమ్మబోరని పేర్కొన్నారు. వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. అంతకు ముందు వీరభద్రీయ కుల సంఘం నాయకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగిర్, నాయకులు ఫైస్, శంకర్, ప్రకాశ్, శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**దర్గాలో ప్రార్థనలు..**

కోనేరు కోనప్ప భారీ మెజార్టీతో విజయం సాధించాలని నెల్లూరులోని రహేమతబాద్ దర్గాలో ఎమ్మెల్యే అభిమాని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ఇర్ఫాన్‌నగర్ కాలనీకి చెందిన సాధిక్ ఇటీవలే దర్గాకు వెళ్లారు.



మాట్లాడుతున్న సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప